# నేపాల్ లో పరిస్థితి పై ప్రకటన

సెప్టెంబర్ 21, 2015

నిన్న రాజ్యాంగం శాసనబద్ధం చేసిన పిమ్మట భారత సరిహద్దు దగ్గర వున్న నేపాల్ ప్రాంతాలలో జరుగుతున్నహింసాత్మక ఘటనలు తత్ఫలితంగా అయిన మృతులు మరియు గాయాల పై మేము తీవ్రంగా ఆందోళన చెందుతున్నాము.  మా సరుకు సరఫరాదారులు మరియు రవాణా వ్యాపారులు కూడా నేపాల్ లో ప్రస్తుతం వున్న అశాంతి పై మరియు నేపాల్ లో వారి కదలికల యందు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదు చేశారు.

ఈ ప్రాంతాలలో వున్న వుద్రిక్తతను తగ్గించటానికి త్వరగా చర్యలు తీసుకోవాలని నేపాల్ రాజకీయ నేతృత్వానికి మేము పదే పదే హెచ్చరించాము.  అది సమయములో చేసివుంటే, ఈ తీవ్రమైన పరిణామాలు జరగకుండా వుండేవి.

నేపాల్ ఎదుర్కొంటున్న రాజనైతిక సవాళ్ల పై నేపాల్ లోని అన్నీ వర్గాలు ఓ ఒప్పందానికి రావాలని మేము ఎల్లప్పుడూ చెప్తున్నాము.  నేపాల్ ఎదుర్కొంటున్న అంశాలు రాజనైతిక తత్వం కలవి వాటిని బలం తో పరిష్కరించలేరు.  ప్రస్తుత సంఘర్షణ కు కారణమైన అంశాలను సమర్ధవంతముగా మరియు నమ్మకంగా పరిష్కరించటానికి నేపాల్ నేతృత్వం చర్యలు తీసుకొంటుందని మేము ఇప్పటికీ ఆశిస్తున్నాము.

న్యూ ఢిల్లీ

సెప్టెంబర్ 21, 2015